క్లుప్తంగా

మున్సిపల్ కమిషనర్‌గా మంజునాథ్‌గౌడ్



నగరి: నగరి మున్సిపల్ కమిషనర్‌గా మంజునాథ్‌గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ దివాకర్‌రెడ్డి బదిలీపై గూడూరు మున్సిపాలిటీకి వెళ్లారు. నందికొట్కూరులో పనిచేస్తున్న మంజునాథ్‌గౌడ్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఆయనకు సిబ్బంది అభినందనలు తెలిపారు.

వేలం వాయిదా

నగరి: నగరి పురపాలక సంఘంలోని నగరి, సత్రవాడ వారపుసంతలు, దినసరి మార్కెట్, బస్టాండు, ట్యాక్సీలు, ఆటోలు, జంతువధ శాల తదితరాలపై గుత్త వసూలు చేసుకునేందుకు నిర్వహించాల్సిన వేలం పాటలను వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ మంజునాథ్‌గౌడ్ తెలిపారు. త్వరలో వేలం తేదీని ప్రకటిస్తామన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న డాక్టర్ మోహన్‌క్రిష్ణ

పాలసముద్రం: ప్రస్తుతం వాతావరణ మార్పు వల్ల వచ్చే సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి మోహన్‌క్రిష్ణ తెలిపారు. ఆయన సోమవారం ఎంఎల్‌హెచ్‌వో సునిత, ఏఎస్ఎం గంగాగౌరి సమక్షంలో వెంగళరాజుకుప్పం గ్రామ సచివాలయ ఆవరణలో 104 వైద్య పరీక్షలు నిర్వహించారు. 104 వాహనంలో జ్వరం, దగ్గు, జలుబు, బీపీ, షుగర్ తదితర రోగాలకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నట్టు తెలిపారు. అనంతరం 35 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుశీల, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నగరి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి.రవికుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధికారులు, ప్రాదేశిక సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, సింగిల్‌విండో అధ్యక్షులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనాలని పేర్కొన్నారు.

స్పందన వినతులపై దృష్టి పెట్టండి

శ్రీరంగరాజపురం: స్పందనలో వచ్చిన వినతులపై రెవెన్యూ సిబ్బంది దృష్టి సారించాలని తహసీల్దార్ ఆల్‌ఫ్రెడ్ ఆదేశించారు. ఆయన సోమవారం స్పందనలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వాటిని సంబంధిత సిబ్బందికి బట్వాడా చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్పందనలో 13 వినతులు వచ్చాయన్నారు. వాటిలో మ్యుటేషన్‌కు 4, డీకేటీ పట్టా కేటాయించాలని 3, ఇంటి నిర్మాణానికి పొజిషన్ పట్టా మంజూరు చేయాలని 2, ఇతరుల ఆక్రమణలో భూమిని కాపాడి హద్దులు చూపించాలని 1, ఇంటి స్థలం ఇప్పించాలని 3 ఉన్నాయన్నారు.

మృత్యుంజయస్వామికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతిపూజ, కలశ స్థాపన పూజలు చేశారు. అనంతరం స్వామివారికి చందనం, నారికేళ్ల, పసుపు, కుంకుమ, విభూది వంటి వాటితో అభిషేకాలు చేశారు. అనంతరం సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై జాతీయ సదస్సు

నారాయణవనం: ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై ఇంజినీరింగ్ అధ్యాపకులకు వారం రోజుల జాతీయ స్థాయి శిక్షణ, సదస్సు సోమవారం సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రారంభమైంది. కళాశాల ఆడిటోరియంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఇ) సలహాదారు రాధాకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం టెక్నాలజీ పరంగా ట్రెండ్‌గా మారిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) అంశంపై కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు బోధించే అధ్యాపకులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు (ఏఐ) పెనుమార్పులను తీసుకువస్తుందన్నారు.

విజ్ఞాన విపణిలో డార్విన్ ఓ మైలురాయి

రేణిగుంట: విజ్ఞాన విపణిలో డార్విన్ సిద్ధాంతం ఓ మైలురాయి అని తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షుడు టి.దామోదరం అన్నారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సోమవారం డార్విన్ జయంతి సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జీవ పరిణామం అనే అంశంపై విద్యార్థులకు క్విజ్ నిర్వహించారు.

ప్రజల గుండెల్లో నిలిచిన జగనన్న

- మంత్రి రోజాకు బ్రహ్మరథం పట్టిన కేబీఆర్‌పురం గ్రామస్తులు
- సచివాలయం ప్రారంభం



మంత్రి రోజాకు గజమాలతో స్వాగతం పలుకుతున్న కేబీఆర్‌పురం గ్రామస్తులు



కేబీఆర్‌పురం సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రోజా

పుత్తూరు: సుపరిపాలన అందించడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా తెలిపారు. ఆమె సోమవారం పుత్తూరు రూరల్ మండలం కేబీఆర్‌పురంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ జగనన్న తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అవినీతి రహిత పాలన చేరువైందన్నారు. గతంలో పనుల కోసం మండల కేంద్రాలకు కాళ్లు అరిగేలా తిరగాల్సి వచ్చేదన్నారు. నేడు వలంటీర్ల ద్వారా ప్రతి సంక్షేమ పథకం ఇంటి వద్దకే అందుతోందన్నారు. కోవిడ్ సమయంలో దేశంలో ఏ ముఖ్యమంత్రీ అందించని సహాయక చర్యలు జగనన్న సచివాలయ సిబ్బంది ద్వారా అందించారని గుర్తు చేశారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. అదే జగనన్న నాలుగున్నరేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని చూడలేని కళ్లున్న కబోదులు టీడీపీ నాయకులని ఎద్దేవా చేశారు. ప్రతి ఇంటికి మంచి చేస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా, తనను నగరి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు.

పూర్ణకుంభంతో స్వాగతం

సచివాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి ఆర్కే రోజాకు కేబీఆర్‌పురం గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు, రాష్ట్ర యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నాలోకనాథం ఆధ్వర్యంలో క్రేన్ సాయంతో గజమాల వేశారు. మంత్రి రోజా గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈఈ వెంకటవినోద్‌రెడ్డి, ఏఈ వీరయ్య, ఎంపీడీవో ప్రసాద్, ఎంపీపీ మునివేలు, వైస్ ఎంపీపీ విమల, మున్సిపల్ వైస్ చైర్మన్ జయప్రకాష్, ఏఎంసీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, జిల్లా ఎస్సీసెల్ జనరల్ సెక్రటరీ సుదర్శన్, గ్రామ సర్పంచ్ జానకి, నాయకులు రవీంద్ర, ప్రసాద్, లక్ష్మణమూర్తి, కుమారస్వామి, వెంకటేశ్వర్లు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

కేబీఆర్‌పురం గ్రామానికి చెందిన దీపక్‌కుమార్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.3 లక్షల చెక్కును మంత్రి ఆర్కే రోజా అందజేశారు. చెక్కు అందుకొన్న దీపక్‌కుమార్ కుటుంబ సభ్యులు జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

రూ.82 లక్షల అభివృద్ధి పనుల ప్రారంభం

- ప్రతిపక్షాలకు అభివృద్ధి కనిపించని కొత్త రోగం వచ్చింది
- పర్యాటక శాఖ మంత్రి ఆర్కేరోజా



వైద్యసిబ్బందితో మంత్రి రోజా



మాట్లాడుతున్న మంత్రి రోజా

నిండ్ర: ప్రతిపక్షాలకు అభివృద్ధి కనిపించని కొత్త రోగం వచ్చిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడాశాఖల మంత్రి ఆర్కేరోజా తెలిపారు. ఆమె సోమవారం ఎలకాటూరులో ఒకే ప్రాంగణంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.21.8 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.20.8 లక్షలతో నిర్మించిన వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించారు. అంతకుముందు మంత్రికి స్థానిక మహిళలు ఘన స్వాగతం పలికి గజమాలలతో సత్కరించారు. మంత్రి మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం అభివృద్ధిని కాగితాలకే పరిమితం చేసిందన్నారు. నేడు రూ.కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేస్తున్నా ప్రతిపక్షాలు అభివృద్ధి జరగలేదని అంటున్నాయని, దీన్ని చూస్తుంటే వారికేదో కొత్తరోగం వచ్చినట్లుందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్లి ప్రజలే అభివృద్ధి పనులను చూపిస్తారని పేర్కొన్నారు. జగనన్న సచివాలయం, వలంటీర్ల వ్యవస్థలతో ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకే తీసుకువచ్చారని చెప్పారు. గ్రామంలోని రైతులకు సమస్యల పరిష్కారానికి సచివాలయం, వ్యవసాయ సంబంధిత సమస్యల పరిష్కారానికి రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య రక్షణకు వెల్‌నెస్ సెంటర్ ఒకే ప్రాంగణంలో ఏర్పాటుచేశామని, ఇది అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ప్రతి సచివాలయ పరిధిలోను రూ.కోటిని అభివృద్ధికి వినియోగిస్తున్నామన్నారు. ఇలా మంచి చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, తహసీల్దార్ నాగమణి, ఎంపీడీవో భవాని, జిల్లా వైద్యాధికారి రవిరాజు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వేణురాజు, సర్పంచ్‌లు చంద్రబాబు, సంధ్య, సుబ్రమణ్యంరాజు, ఎంపీటీసీ విజేష్, సింగిల్ విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి మేరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దామోదరం, కో–ఆప్షన్ సభ్యుడు అనీల్, మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేసవికి ముందే తాగునీటి సమస్య పరిష్కారం

విజయపురం (నగరి): రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్య తలెత్తకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని మంత్రి ఆర్‌కే రోజా అధికారులను ఆదేశించారు. సమస్య ఉన్న పంచాయతీల్లో జెడ్పీ నిధులతో బోరు వేయిస్తున్నారు. ఆదివారం జంబాడలో రూ.3 లక్షలతో బోరు వేయించారు. ఆమె మాట్లాడుతూ రానున్న వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా ముందే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉన్న బోర్లను సరిచేయడం, ట్యాంక్‌లను శుభ్రం చేయడం తదితర పనులు చేస్తున్నట్లు తెలిపారు. జంబాడలో బోర్లు వేయడం ద్వారా చిన్న జంబాడ గ్రామానికి తాగునీటి సమస్య తీరుతుందని పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ బాలాజీ, కన్వీనర్ గోపి, సర్పంచ్ భాస్కర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు విద్యార్థికి అరుదైన గౌరవం



మునస్వామిని సత్కరిస్తున్న అధ్యాపకులు

పుత్తూరు: స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థి టి.మునస్వామి న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవంలో పాల్గొన్నాడని ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆయన సోమవారం విద్యార్థి మునస్వామిని అభినందించారు. విద్యార్థులు ఎన్‌సీసీలో రాణించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ వీరయ్య, అధ్యాపకులు దేవకి, బాబూరావు, ధర్మారావు, ఎన్‌సీసీ క్యాడెట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

వరి, వేరుశనగ సాగులో మెళకువలు పాటించాలి



వరి పంటను పరిశీలిస్తున్న ఏవో ఢిల్లీప్రసాద్

పాలసముద్రం: మండలంలోని రైతులు వరి, వేరుశనగ సాగులో తగిన మెళకువలు పాటించాలని వ్యవసాయ అధికారి ఢిల్లీప్రసాద్ తెలిపారు. ఆయన సోమవారం శ్రీకావేరిరాజుపురం పంచాయతీ చెరువుముందర కండ్రిగలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. వరి, వేరుశనగ పంటకు సేంద్రియ ఎరువులు విరివిగా వాడాలని సూచించారు. తద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా తీసుకున్న జింక్ సల్ఫేట్, బోరాన్, జిప్సం ఎరువులను సమతుల్యంగా వాడాలన్నారు. అపరాలతో పంట మార్పిడి చేయాలని తెలిపారు. నేల ఆరోగ్యంగా ఉంటే పంట అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. వేరుశనగ కోత, నిల్వలో జాగ్రత్తలు, కత్తెర పురుగు నివారణ చర్యల గురించి వివరించారు. బిందు సేద్యం పద్ధతిలో చెరుకు సాగు చేసుకోవాలని, డ్రమ్ సీడర్ ద్వారా వరి సాగు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. కూలీల ఖర్చు కూడా తగ్గుతుందన్నారు. వరిలో ఆకుముడుత, కాండం తొలుచు పురుగు నివారణ చర్యలు, చెరుకులో ఎరువులు వాడేటప్పుడు తీసుకోవాలని జాగ్రత్తలను తెలియజేశారు. వ్యవసాయ సహాయకులు వనజ, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నాణ్యత తప్పనిసరి



పనులను పరిశీలిస్తున్న రాజశేఖర్

పెనుమూరు (కార్వేటినగర్): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో నాణ్యత తప్పనిసరిగా ఉండాలని సంస్థ సంచాలకులు రాజశేఖర్ తెలిపారు. ఆయన సోమవారం గుంటిపల్లె, గుత్తావాళ్లవూరులో ఉపాధి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మార్చి నెలాఖరుకు వందశాతం పనులు పూర్తిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సుబ్రమణ్యం, టెక్నికల్ అసిస్టెంట్ మదివానన్, వినోద్, పరదేశి, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

బాగుపడిన రోడ్డు



నాడు అధ్వానంగా ఉన్న శ్రీహరిపురం ఆదిఆంధ్రవాడ రోడ్డు



నేడు గ్రావెల్ వేసిన రోడ్డు

విజయపురం (నగరి): మండలంలోని శ్రీహరిపురం ఆదిఆంధ్రవాడకు దశాబ్ద కాలంగా సరైన రోడ్డు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు పెరగడంతో నడిచేందుకు కూడా వీలుకాని పరిస్థితి. ఈ క్రమంలో గ్రామస్తులు ఈ విషయాన్ని మంత్రి ఆర్కే రోజా దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి వెంటనే గ్రావెల్ రోడ్డు వేయించడంతో ఆది ఆంధ్రవాడ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సారా తయారీ కేంద్రాలపై దాడి



బెల్లపు ఊటను ధ్వంసం చేస్తున్న ఎస్ఐ ప్రసాద్

పాలసముద్రం: మండలంలోని నరసింహపురంలో నాటు సారా తయారీ కేంద్రాలపై పోలీసులు దాడి చేశారు. ఎస్ఐ ప్రసాద్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ముందుగా అందిన సమాచారం మేరకు దాడి చేసినట్టు తెలిపారు. దాడుల్లో 17 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. 2000 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి పరికరాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. వి.లక్ష్మి(47)పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మండలంలో నాటు సారా తయారీ, విక్రయాలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ మహేష్, వేదనాయగం పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాలి



ఇల్లత్తూరులో కుశస్థలి నదిలో ఉన్న తాగునీటి ట్యాంక్‌ను పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

విజయపురం (నగరి): తాగునీటి ట్యాంకుల్లో తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని జిల్లా ఇంజినీరు, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యం అధికారి పి.వి. నరేంద్ర కుమార్ ఆదేశించారు. ఆయన సోమవారం విజయపురం మండలం ఇల్లత్తూరు కుశస్థలి నదిలో ఏర్పాటు చేసిన రాజీవ్ టెక్నాలజీ పైలెట్ ప్రాజెక్టు ట్యాంకులను పరిశీలించారు. అలాగే నిండ్ర మండలంలో ఉన్న సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకం పనితీరు, నిర్వహణను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు ఇచ్చారు. ప్రతి నెలా వచ్చే కరెంట్ బిల్లు తగ్గుముఖం పట్టడానికి, ప్రతి మోటార్ వద్ద కెపాసిటర్‌ను అమర్చాలని సూచించారు. సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకం నిర్వహణ రిజిస్టర్లను పరిశీలించారు. నిండ్రలో అమర్చిన గ్యాస్ క్లోరినేషన్ పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగరి డీఈఈ ఆర్.సతీష్ కుమార్, ఏఈఈ ఆర్.శైలేంద్ర, విజయపురం ఏఈఈ కె.వి.శ్రీకాంత్, నిండ్ర ఏఈఈ కె.అంజేరయ్య, చిత్తూరు క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ లక్ష్మీసుధ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే సీఎం ధ్యేయం



నాసంపల్లిలో ట్యాంకును ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి



కలిజవేడులో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

గంగాధర నెల్లూరు: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలిపారు. ఆయన సోమవారం కే నాసంపల్లెలో రక్షిత మంచి నీటి ట్యాంకు, కలిజవేడులో ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గడపకు గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో కలిజవేడు పంచాయతీలో పర్యటిస్తున్నప్పుడు స్థానికులు, సర్పంచ్ నీలావతి, కార్మిక సంఘం నాయకుడు కలిజవేడు సుబ్రమణ్యం రెడ్డి గ్రామానికి రక్షిత మంచినీటి ట్యాంకు, మినరల్ వాటర్ ప్లాంట్ కావాలని కోరినట్టు తెలిపారు. ప్రభుత్వం రూ.20 లక్షల మంజూరు చేయడంతో నాసంపల్లిలో రూ.15 లక్షలతో రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మించినట్టు తెలిపారు. అదేవిధంగా కలిజవేడులో రూ.5 లక్షలతో వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసినట్టు తెలిపారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, వచ్చే ఎన్నికల్లో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పూర్ణచంద్రారెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, జిల్లా రైతు అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ చిన్నమ రెడ్డి, సర్పంచ్ ముని రాజారెడ్డి, జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు కలిజవేడు సుబ్రమణ్యం రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి రహిత సమాజానికి కృషి చేయండి



కుష్టువ్యాధిగ్రస్తులకు పాదరక్షలు, దుస్తులు వితరణ చేస్తున్న హెచ్‌ఎం హేమారెడ్డి

కార్వేటినగరం: కుష్టువ్యాధి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు తెలిపారు. కత్తెరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవణలో సోమవారం కుష్టువ్యాధిగ్రస్తులకు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం హేమారెడ్డి పాదరక్షలు, పంచెలు, చీరలు వితరణ చేశారు. డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి కుష్టువ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి ప్రాథమిక దశలోనే వైద్య సేవలు అందించాలన్నారు. హెచ్‌ఎం హేమారెడ్డి మాట్లాడుతూ కుష్టువ్యాధితో బాధపడుతున్న వారిపట్ల వివక్ష చూపరాదన్నారు. కార్యక్రమంలో తుడా ప్లానింగ్ విశ్రాంత అధికారి కృష్ణారెడ్డి, డాక్టర్ హేమశ్రీ, సీహెచ్‌వో రాజేశ్వరి, పర్యవేక్షకులు త్యాగు తదితరులు పాల్గొన్నారు.

15న షాదీమహల్ ప్రారంభం



పుత్తూరులో నిర్మితమైన షాదీమహల్



పోస్టర్లు విడుదల చేస్తున్న మంత్రి రోజా

పుత్తూరు: పట్టణంలో రూ.1.85 కోట్లతో నిర్మించిన షాదీమహల్‌ను 15వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా తెలిపారు. ఆమె సోమవారం షాదీ మహల్ ప్రారంభోత్సవ పోస్టర్లు విడుదల చేశారు. మంత్రి మాట్లాడుతూ నగరి నియోజకవర్గ ముస్లింల చిరకాల స్వప్నమైన షాదీమహల్ నిర్మాణం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నెరవేరుతోందని తెలిపారు. పలువురు మంత్రులు హాజరవుతున్న ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులందరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మాహీన్, మున్సిపల్ వైస్ చైర్మన్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయం కోసం సైనికుల్లా పనిచేయాలి



మాట్లాడుతున్న అన్బలగన్, తులసి యాదవ్

పాలసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏదైనా చెప్పాడంటే కచ్చితంగా చేస్తారని, ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం కోసం కృషి చేయాలని జెడ్పీటీసీ అన్బలగన్, మండల కన్వీనర్ తులసి యాదవ్ తెలిపారు. వారు సోమవారం నరసింహపురంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ అందాయన్నారు. టీడీపీ హయాంలో ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలన్నారు. పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. బలిజకండ్రిగ నుంచి నరసింహపురం వరకు బుధవారం నిర్వహించనున్న బైక్ ర్యాలీకి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. రైతు భరోసా కేంద్రం చైర్మన్ పోలయ్య, రవిరెడ్డి, మండల బూత్ కన్వీనర్ సుబ్రమణ్యరాజు, చిన్నబ్బరాజు, చిన్నపయ్యన్, తిరుమల, బాబు, గోవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.

శ్మశానాలకు స్థలాలు చూపాలని వినతి

పుత్తూరు: వడమాలపేట మండలంలోని పలు దళితవాడలకు శ్మశాన స్థలాలు లేవని, అన్నింటికీ ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జయంత్ బాబు కోరారు. ఆయన సోమవారం తహసీల్దార్ వి.రాజసింహనరేంద్రకు వినతి పత్రం అందజేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు డేవిడ్, నాగరాజు, లోకనాథం, వెంకటేష్, మునిబాబు, బాల, ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలలోనూ స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్



సర్టిఫికెట్లు అందుకున్న స్కౌట్ అండ్ గైడ్స్ సభ్యులు

పుత్తూరు: ప్రతి పాఠశాలలోనూ స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్ ఉండాలని స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కుప్పిరెడ్డి సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం నూతన స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్ సభ్యులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలోనే క్రమశిక్షణకు అలవాటు పడాలని, అందుకు స్కౌట్ అండ్ గైడ్స్ మంచి వేదిక అన్నారు. జిల్లా స్కౌట్ అండ్ గైడ్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ ఏ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణలో పుత్తూరు, నారాయణవనం, పిచ్చాటూరు, నాగలాపురం మండలాలకు చెందిన 80 యూనిట్లు రిజిస్ట్రేషన్లు చేసుకున్నాయి. శిక్షణ పొందిన యూనిట్ సభ్యులందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో శిక్షకులు ఎంఎం రెడ్డి, బాలప్రసాద్, నాగలాపురం ఎంఈవో రాజు, పీడీ బాబు, హెచ్‌ఎం భువనేశ్వరి, కోఆర్డినేటర్ శాంతకుమారి పాల్గొన్నారు.